రూ.10 కోట్లతో సన్నూరు వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి...

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి -- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి...
జిల్లా కలెక్టర్ సత్యశారదతో ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష..



రాయపర్తి నవంబర్ 3 (వుదయం ప్రతినిధి):మండలంలోని సన్నూరు గ్రామ ప్రసిద్ధ శ్రీ స్వయంభూ వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధి పనుల పురోగతిపై వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో ఆమె ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.సమీక్ష సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్యశారదకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.అనంతరం వారిద్దరూ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.10 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ నిధులతో చేపట్టిన పనుల పురోగతిని ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా ప్రారంభించాల్సిన నిర్మాణాల వివరాలపై ఆరా తీశారు.ప్రధాన అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు:ఆలయ ప్రాంగణంలో 111.08 ఐ 111.08 అడుగుల విస్తీర్ణంలో కోనేరు నిర్మాణానికి రూ.261.89 లక్షలు, అనివెట్టి మండపానికి రూ.57.28 లక్షలు, శ్రీ లక్ష్మీ అమ్మవారి ఆలయ నిర్మాణానికి రూ.15.94 లక్షలు, 1,344 అడుగుల ప్రాకార గోడ నిర్మాణానికి రూ.242.24 లక్షలు, పోర్టికో మండపానికి రూ.39.89 లక్షలు కేటాయించారు.శివాలయ నిర్మాణానికి రూ.120 లక్షలు, ఆలయ సుందరీకరణకు రూ.60 లక్షలుకేటాయించారు. ఇప్పటివరకు అనివెట్టి మండపం, పోర్టికో మండపం, ప్రాకార గోడ, ఔటర్ ప్రాకార గోడ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అనివెట్టి, పోర్టికో మండపాల సుందరీకరణ, ప్రాకార గోడ ప్రవేశ ద్వారాలు, కోనేరు నిర్మాణం, శ్రీ ఆండాళ్ అమ్మవారి ఆలయం, శివాలయ నిర్మాణ పనులు ఇంకా చేపట్టాల్సి ఉంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మిగిలిన పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా నంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత నమయంలో పూర్తి చేయాలని నూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్‌ను కోరారు.సన్నూరు శ్రీ స్వయంభూ వేంకటేశ్వర స్వామి ఆలయానికి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుమ,వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక సర్పంచ్, ఆలయ ధర్మకర్తలు, అభివృద్ధి కమిటీ బాధ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన పట్టభద్రులందరికీ ఓటు హక్కు కల్పించాలి!

ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి...

రాయపర్తి, నవంబర్ 3(వుదయం ప్రతినిధి): అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేలా ఓటర్లుగా నమోదు కావాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలంలోని కేశవపురం, జింకురామ్ తండా, ఎర్రకుంట తండా గ్రామాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై గ్రామ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని నాయకులు చర్చించారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పట్టభద్రులకు అవసరమైన సహకారం అందించాలని నిర్ణయించారు.ప్రతి గ్రామంలో నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ అర్హులైన వారందరికీ ఓటు హక్కు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి పూస మధు, క్లస్టర్ ఇన్‌చార్జి కర్ర రవీందర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు ఎలమంచి శ్రీనివాస్, ఆశ్రఫ్ పాషా స్థానిక నాయకులు మోలుగురి పున్నమయ్య, జలగం మల్లయ్య, బికోజీ, అలుగోజు రమేష్, దుమ్ సింగ్, శేఖర్, శ్రీనివాస్, గాజుల రవీందర్, భాస్కర్, అలుగోజు వెంకన్న, నీలం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటా!

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..
రాయపర్తి నవంబర్ 3(వుదయం ప్రతినిధి): ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తూ, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి భరోసా ఇచ్చారు. రాయపర్తి మండలం సన్నూరు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన లేధాల నర్సయ్య, చిన్నపాక గౌతమి కుటుంబాలను ఆమె పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను కలిసి వారి మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అనుకోని విషాదాలతో కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయిన పరిస్థితిని చూసి ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఇలాంటి కష్టకాలంలో అధైర్యపడవద్దని, తాను వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా వారి వెన్నంటే ఉంటూ, బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో మెరిసిన సెయింట్ పీటర్స్ విద్యార్థిని!

ఎ. హన్సికకు పాఠశాల యాజమాన్యం అభినందనలు

హనుమకొండ సిటీ, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) :
నేషనల్ వైల్డ్ లైఫ్ వీక్ (జాతీయ వన్యప్రాణి వారోత్సవాల) సందర్భంగా ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ (రాఓూ) సౌజన్యంతో కాకతీయ జూలాజికల్ పార్క్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలలో హనుమకొండ (ఓల్డ్ బస్ డిపో) లోని 'సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్' విద్యార్థిని విశేష ప్రతిభ కనబరిచింది. ?ఈ చిత్రలేఖన పోటీల సీనియర్ విభాగంలో 10వ తరగతికి చెందిన ఎ. హన్సిక ప్రథమ బహుమతి (ఫస్ట్ ప్రైజ్) సాధించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవంలో ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ (ణఖీూ), ముకుందా రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఖీ=ా) శ్రీనివాస్, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ (రాఓూ) ప్రతినిధి నాగేశ్వరరావు చేతుల మీదుగా హన్సిక బహుమతితో పాటు ప్రశంసాపత్రాన్ని



అందుకున్నారు.
?జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చిన విద్యార్థిని ఎ. హన్సికను, ఆమెను తీర్చిదిద్దిన డ్రాయింగ్ టీచర్ రాపోలు శ్రీనివాస్ ను పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపు మాథ్యూస్ రెడ్డి, డైరెక్టర్ గోపు సునీత రెడ్డి, పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ఇలాగే ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు.

మత్తుకు దూరంగా లక్ష్యానికి చేరువగా యువత అడుగులు వేయాలి.

భీమవరం నుంచి ఢిల్లీ వరకు 3 వేల కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేస్తున్న 62 ఏళ్ల విజయలక్ష్మి పిలుపు.



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 3.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని వక్తలు పిలుపునిచ్చారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నర్సంపేటలో పోలీసు శాఖ, మహిళా సాధికారత విభాగం, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ సంయుక్త ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమవరం నుంచి ఢిల్లీ వరకు సుమారు 3 వేల కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేపట్టిన 62 ఏళ్ల సామాజిక కార్యకర్త ఐ. విజయలక్ష్మి విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలను వివరించారు. వయస్సుతో సంబంధం లేకుండా సంకల్పం, పట్టుదల ఉంటే సమాజంలో మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు. చెడు అలవాట్లకు, స్నేహితుల ఒత్తిడికి లొంగకుండా లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని అన్నారు. నర్సంపేట సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నివారణకు పోలీసు శాఖతోపాటు విద్యానంస్థలు, తల్లిదండ్రులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఎస్ఐ నిహారిక మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగానికి ఎవరైనా ఒత్తిడి చేసినా వెంటనే తల్లిదండ్రులు, అధ్యాపకులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ ఎం. రాంబాబు, మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త ఎస్. రజిత మాట్లాడుతూ యువతలో మాదకద్రవ్యాల వ్యతిరేక చైతన్యం పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్సీసీ అధికారి డాక్టర్ రాజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

డిసెంబర్ 15 నుంచి ఆశాల నిరవధిక సమ్మె

మెడికల్ ఆఫీసర్లకు సమ్మె నోటీసులు అందజేత. బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు.



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 3.
ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, బాంజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లకు ఆశా కార్యకర్తలతో కలిసి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా గోనె యువరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిందని విమర్శించారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలందరూ విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెలో పాల్గొంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీపీ యూనిట్ అధ్యక్షురాలు సంధ్య, బాంజీపేట పీహెచ్‌సీ అధ్యక్షురాలు సునీత, నాయకులు లలిత, రమ, సరోజన, లత, విజయ తదితరులు పాల్గొన్నారు.

గర్భధారణ తొలి 3 నెలల్లోనే ఏ ఎన్ సి నమోదు చేయాలి: డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

గట్లకానపర్తి గ్రామంలో డీఎంహెచ్ఓ క్షేత్రస్థాయి తనిఖీ
నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు.. ఇంటింటి సర్వే చేపట్టాలని ఆదేశం

హనుమకొండ, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) : హనుమకొండ జిల్లా శ్యాంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గట్లకానపర్తి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య మంగళవారం క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.
?గట్లకానపర్తి ఉప కేంద్రంలో గత 3 నెలలుగా గర్భిణుల ముందస్తు నమోదు (ఏ ఎన్ సి రిజిస్ట్రేషన్) శాతం తక్కువగా ఉండటంతో డీఎంహెచ్ఓ స్పందించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు 4 సూపర్‌వైజర్ బృందాలను ఏర్పాటు చేసి, మానిటరింగ్ బాధ్యతలను ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రజితకు అప్పగించారు. ఈ క్రమంలోనే డీఎంహెచ్ఓ నేరుగా గ్రామాన్ని సందర్శించి గర్భిణుల నమోదు స్థితిగతులను సమీక్షించారు.

?ముందస్తు నమోదు తప్పనిసరి, ప్రతి గర్భిణిని గర్భధారణ పొందిన మొదటి మూడు నెలలోనే (ఫస్ట్ ట్రైమిస్టర్) గుర్తించి, తప్పనిసరిగాూచీజ నమోదు ప్రక్రియను



పూర్తి చేయాలి.
?నమోదైన గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన ఐరన్-ఫోలిక్ యాసిడ్ మాత్రలు మరియు ఇతర ఔషధాలను అందించాలి.
?ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు ఉన్న (హైరిస్క్) గర్భిణులను ముందస్తుగానే గుర్తించి, వారికి ప్రత్యేక వైద్య సేవలు అందేలా పర్యవేక్షించాలి.? ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పరస్పర సమన్వయంతో గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి, అర్హులైన ఏ ఒక్క గర్భిణి కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలి.
?ఈ తనిఖీ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రజిత, పి హెచ్ ఎన్ శోభ, హెల్త్ సూపర్‌వైజర్లు రమాదేవి, పద్మజ, ఎం పి హెచ్ ఈ ఓ లు సంపత్, భద్రయ్యతో పాటు స్థానిక ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ ట్రాక్టర్లతో వాణిజ్య రవాణా

మూడు ట్రాక్టర్లు సీజ్
నిబంధనలను ఉల్లంఘించే వాహనాలపై చర్యలు తప్పవు
జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్



జయశంకర్ భూపాలపల్లి: నవంబర్ 03(వుదయం జిల్లా ప్రతినిధి)
వ్యవసాయ అవసరాల కోసం వినియోగించాల్సిన ట్రాక్టర్లతో వాణిజ్య రవాణా చేపడుతున్న వారిపై భూపాలపల్లి రవాణాశాఖ అధికారులు మంగళవారం చర్యలు చేపట్టారు. వ్యవసాయ ట్రాక్టర్లను కమర్షియల్ అవసరాలకు ఉపయోగిస్తూ మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. పట్టణంలోని మంజూరు నగర్, బాంబులగడ్డ ప్రాంతాల్లో రవాణాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అవసరాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న ట్రాక్టర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తూ మట్టి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మూడు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి సీజ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయ ట్రాక్టర్లను వాణిజ్య రవాణాకు వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని, నిబంధనలకు ఉల్లంఘించే వాహనాలపై తనిఖీలు కొనసాగిస్తూ చర్యలు హెచ్చరించారు.ఈ తనిఖీల్లో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఫహీమ సుల్తానా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తండ్రి లేని బాలుడి చదువుకు 'రోటరీ క్లబ్ సెంట్రల్' చేయూత

కొంగ అరుష్ పూర్తి విద్యా ఫీజు చెల్లించిన రోటరీ క్లబ్
తండ్రి లేని బాలుడి చదువుకు 'రోటరీ క్లబ్ సెంట్రల్' చేయూత



వరంగల్ సిటీ, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) : తండ్రిని కోల్పోయిన ఓ నిరుపేద విద్యార్థి చదువుకు రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకుంది. వరంగల్ లిటిల్ మాస్టర్ హైస్కూల్‌లో 1వ తరగతి చదువుతున్న కొంగ అరుష్ ఏడాదినోటి విద్యా ఫీజు రూ.15,000లను క్లబ్ సభ్యులు స్వయంగా చెల్లించారు.?కోవిడ్ సమయంలో భర్తను కోల్పోయిన బాలుడి తల్లి కొంగ చందన, తన కుమారుడి చదువు కోసం రోటరీ క్లబ్‌ను ఆశ్రయించగా సభ్యులు వెంటనే స్పందించి ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు.?ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు సోమ వేణుగోపాల్ మాట్లాడుతూ.. పేద విద్యార్థులను ప్రోత్సహించడం, వారికి విద్యా అవకాశాలు కల్పించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా చైర్మన్, క్లబ్ మాజీ అధ్యక్షుడు బేతి అశోక్ బాబు మాట్లాడుతూ.. ఈ చిన్నారికి అందించిన సహాయం అతని ఉన్నత భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ సెక్రెటరీ నాయిని అనిల్, సుంకనపల్లి శ్రీనివాస్, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ కార్మికులపై వేతన కోతలు అన్యాయం

- హన్మకొండలో ఉద్యోగుల విస్తృతస్థాయి సమావేశం

హనుమకొండ టౌన్, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) : జిల్లాలోని బీసీ నంక్షేమ హాస్టళ్లలో వనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం, అధికారులు వెంటనే వరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ హన్మకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు.?హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లో ఎస్. రమాదేవి అధ్యక్షతన బీసీ హాస్టల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల విస్తృతస్థాయి నమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బొట్ల చక్రపాణి మాట్లాడుతూ... బీసీ హాస్టళ్లలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత, నిర్ణీత పనిగంటలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.?ప్రధాన డిమాండ్లు:
?నమాన పనికి నమాన వేతనం: ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, అప్పటివరకు 'సమాన పనికి సమాన వేతనం' అమలు చేయాలి.?రూ. 42,000 కనీన వేతనం: పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ (గ్రా=జ) ని ప్రకటించి, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి నెలకు రూ. 42,000 కనీన వేతనంగా నిర్ణయించాలి.
?వేతన కోతలు ఎత్తివేయాలి: ప్రభుత్వ సెలవు దినాల్లో కార్మికుల జీతాల్లో



కోతలు విధించే విధానాన్ని వెంటనే స్వస్తి పలకాలి. కొత్తగా చేరిన కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లించే పద్ధతిని సరిదిద్దాలి.?కొత్త సిబ్బంది నియమాకం: విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కుక్‌లు, హెల్పర్లు, స్వీపర్లు, వాచ్‌మెన్లను నియమించి, అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి.?హక్కుల సాధన కోసం ఉద్యోగులందరూ ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎం.డి. రహీం, అనిల్ రాజు, రవీందర్, హరికృష్ణ, శోభ, పద్మ, పరమేశ్వరి, తిరుమల, సుభద్ర, నాని తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులు పీఎం రహత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



భూపాలపల్లి నవంబర్ 03(వుదయం విలేకరి)రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సత్వర వైద్య చికిత్స అందించి విలువైన ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రాహత్, రహవీర్ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రధానమంత్రి రాహత్ పథకం కింద రోడ్డు ప్రమాద బాధితులకు గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో కిరణ్ ఆసుపత్రి, యోధా ఆసుపత్రి, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, మహాదేవపూర్, చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రులు కలిపి మొత్తం ఐదు గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. అదేవిధంగా, రోడ్డు ప్రమాద బాధితులను ప్రమాదం జరిగిన మొదటి గంటలోనే ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రోత్సాహకం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం రహవీర్ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం కింద అర్హులైన వారికి ఒక్కో ప్రమాద ఘటనకు రూ. 25 వేల నగదు ప్రోత్సాహకం అందజేయడంతో పాటు, దేశవ్యాప్తంగా ప్రతిఏటా అత్యుత్తమ సేవలు అందించిన పది మందికి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున జాతీయ స్థాయి అవార్డులు అందజేస్తారని వివరించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సహాయం కోసం 112 నంబర్‌కు ఫోన్ చేయాలని, క్షతగాత్రులను సమీపంలోని గుర్తింపు పొందిన ఆసుపత్రికి తరలించేందుకు సహకరించాలని సూచించారు. ప్రమాద బాధితులను చూసి నిర్లక్ష్యం చేయకుండా మానవతా దృక్పథంతో స్పందించి, సకాలంలో వైద్య సహాయం అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు.ప్రధానమంత్రి రాహత్, రహవీర్ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.



దాసరి లింగయ్య మృతదేహానికి ఘనంగా నివాళులర్పించిన నాయకులు.

భూపాలపల్లి నవంబర్ 03 వుదయం ప్రతినిధి.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన దసారపు రవి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం తండ్రి దాసరి లింగయ్య మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వివిధ రాజకీయ, సామాజిక సంఘాల నాయకులు గర్మిళ్లపల్లిలోని ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం దాసరి లింగయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో వారికి మనోధైర్యం కల్పించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు రామ్ రామచందర్ మాదిగ, జిల్లా నాయకులు సోముల శ్రీనివాస్ మాదిగ, గాజుల బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు మాడుగుల వీరయ్య మాదిగ, అక్కల భద్రయ్య, ఇల్లందుల శంకర్, రేణిగుంట్ల శంకర్, ఈసంపెల్లి పోశాలు, పాల శంకర్ మాదిగ,ఈసంపెల్లి రాజయ్య మాదిగ పలువురు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని దాసరి లింగయ్యకు నివాళులర్పించారు.

విద్యార్థుల హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తా

ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ బుర్ర స్వాతి



భూపాలపల్లి నవంబర్ 03(వుదయం విలేకరి)

విద్యార్థుల హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తానని నూతనంగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ బుర్ర స్వాతి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్‌గా తనను ఎన్నుకున్నందుకు ఐసా జాతీయ కమిటీ సభ్యులు వేమన బుర్ర స్వాతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించిన రాష్ట్ర వర్క్‌షాప్‌లో 21 మందితో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తనకు రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందని బుర్ర స్వాతి పేర్కొన్నారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ కమిటీ సభ్యులు వేమన గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి, విద్యార్థి సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, మహిళా విద్యార్థుల హక్కుల సాధన కోసం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం ఐసా ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు నిర్వహిస్తానని తెలిపారు. విద్యార్థినులందరినీ ఐక్యం చేస్తూ విద్య, వైద్యం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

వర్షం పడుతున్నా చెట్లకు నీటి తడులు!

నీటి పొదుపుపై ప్రభుత్వ సూచనలు. నర్సంపేట మున్సిపాలిటీ తీరు మాత్రం భిన్నం!
వర్షం కురుస్తున్న సమయంలో చెట్లకు నీళ్లు పోయడం అవసరమా? ప్రజల ప్రశ్న.

నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 3.



ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, నీటి కొరత తలెత్తకుండా ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రభుత్వం ప్రజలకు సూచిస్తోంది. నీటి వనరులను కాపాడుకోవాలని, తాగునీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికార యంత్రాంగం విస్తృతంగా అవగాహన కల్పిస్తోంది. మరోవైపు మిషన్ లైఫ్ కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిస్తోంది. నర్సంపేట మున్సిపాలిటీలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో వర్షం కురుస్తున్న సమయంలోనే మున్సిపాలిటీ సిబ్బంది చెట్లకు నీటిని పోస్తుండటం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రకృతి సహజంగానే వర్షం ద్వారా మొక్కలకు, చెట్లకు నీరు అందిస్తున్న సమయంలో మళ్లీ మున్సిపాలిటీ నీటిని వినియోగించి చెట్లకు తడులు పెట్టాల్సిన అవసరం ఏమిటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు భవిష్యత్తులో నీటి ఎద్దడి ఏర్పడకుండా నీటిని పొదుపుగా వాడాలని ప్రభుత్వం చెబుతుంటే, మరోవైపు వర్షం పడుతున్న సమయంలోనూ చెట్లకు నీటిని సరఫరా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రజలు నిలదీస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో నీటి వినియోగంపై సరైన పర్యవేక్షణ ఉందా? ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరిస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీ వంటి అనేక సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన మున్సిపల్ యంత్రాంగం నీటి పొదుపు విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. వర్షం కురిసిన రోజుల్లో చెట్లకు నీరు పోయకుండా, అవసరమైనప్పుడు మాత్రమే నీటిని వినియోగించేలా సిబ్బందికి ఆదేశాలు ఇవ్వాలని, నీటి వృథాను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం చెబుతున్న నీటి సంరక్షణ సందేశాన్ని మున్సిపాలిటీ అధికారులు కూడా ఆచరణలో చూపించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

సర్పంచ్ రామంచ వెన్నెల దయాకర్

హసన్‌పర్తి, నవంబర్3

(వుదయం ప్రతినిధి):

హసన్‌పర్తి మండలం అనంతసాగర్ గ్రామంలో సర్పంచ్ రామంచ వెన్నెల దయాకర్ ఆధ్వర్యంలో మంగళవారం మహిళల ఆరోగ్య వికాస్ అవగాహన కార్యక్రమంతో పాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..., గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే, నివారించే అవకాశం ఉందన్నారు. మహిళలు పీఐఏ, వీఐఎల్ఐ పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ ముందస్తు లక్షణాలను గుర్తించవచ్చని తెలిపారు. అనుమానిత లక్షణాలు కనిపిస్తే కొల్పోస్కోపీ, బయాప్సీ వంటి తదుపరి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మహిళలు ఎలాంటి భయం, సంకోచం లేకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనుష, ఏపీఎం నారాయణ, ఉపసర్పంచ్ బండ దామోదర్ రెడ్డి, మహిళలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఒత్తిడిని జయించేందుకు క్రీడలే ఉత్తమ మార్గం: ఐజీ గజారావు భూపాల్

క్రీడా నిపుణులుగా కదనరంగంలోకి 1,458 మంది పోలీసులు
పోలీసుల్లో క్రీడాస్ఫూర్తిని నింపేలా 'క్లస్టర్--డి' పోటీలు
వరంగల్ క్రైం, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) :



విధి నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఐజీ గజారావు భూపాల్ పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్--2026 (క్లస్టర్--డి) పోటీలను మంగళవారం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌తో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు.

?ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని మరియు క్రమశిక్షణను పెంపొందిస్తాయని, క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తితో ప్రతిభ చాటాలని కోరారు. పోటీలను సమర్థవంతంగా ఏర్పాటు చేసిన వరంగల్ సీపీని, ఇతర అధికారులను ఐజీ అభినందించారు.

నేటి నుండి 5వ తేదీ వరకు (3 రోజుల పాటు), హనుమకొండ జేసీ స్టేడియం, ఖఉూ కళాశాల, భీమారంలోని ఖూూ కళాశాల మైదానాలు.

?భాగస్వామ్యం: తెలంగాణ వ్యాప్తంగా వివిధ యూనిట్ల నుంచి 1,458 మంది పోలీసు క్రీడాకారులు.

?ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రాయల ప్రభాకర్ రావు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఆర్ఐలు, ఇతర పోలీస్ అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

చిన్నారుల హాజరు పెంచి నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి.

అంగన్వాడీ కేంద్రం, వి.ఓ. భవన్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద.



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 3.రాయపర్తి మండలంలోని వెంకటేశ్వర్లపల్లె గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని, ముదిపిరాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న విలేజ్ ఆర్గనైజేషన్ (వి.ఓ.) భవన్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. మొదట వెంకటేశ్వర్లపల్లె అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారుల హాజరు, వారికి అందిస్తున్న పౌష్టికాహారం, కేంద్రంలోని మౌలిక వసతులు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. చిన్నారులకు ప్రతిరోజూ నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిబ్బందికి సూచించారు. పిల్లలందరూ ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చేలా చర్యలు తీసుకొని హాజరు శాతాన్ని పెంచాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు కూడా ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రాలకు హాజరై కొంత సమయం గడిపేలా చూడాలని, వారికి అందించే పౌష్టికాహారం, ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. అనంతరం ముదిపిరాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న వి.ఓ. భవన్ పనులను పరిశీలించి, నిర్మాణ పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన వెంటనే మహిళా సంఘాలకు భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు పూర్తిస్థాయిలో ప్రయోజనం చేకూర్చేలా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఆర్డీవో సుమ, తహసీల్దార్ శ్రీనివాస్, డీఆర్డీవో నాగపద్మజ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

ఎగ్ కార్డుల పంపిణీతో పౌష్టికాహార విప్లవం

ఎర్రబెల్లి దయాకర్ రావు, వద్దిరాజు రవిచంద్ర లీడర్‌షిప్‌కు ప్రశంసలు!
-- పర్వతగిరిలో 30 మంది పేద కుటుంబాలకు 'ఎగ్ కార్డులు
- ప్రేమ్ కుమార్, వినీత్ రావు చేతుల మీదుగా కార్డ్స్ పంపిణీ.. హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు



పర్వతగిరి , నవంబర్ 3 (వుదయం ప్రతినిధి):

నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలానికి చెందిన సుమారు 30 మంది లబ్ధిదారులకు ఉచిత 'ఎగ్ కార్డుల'ను ఘనంగా పంపిణీ చేశారు. మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావుల మార్గదర్శకత్వంలో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

పర్వతగిరిలోని శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో 'ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్' నాయకులు ఎర్రబెల్లి ప్రేమ్ కుమార్, ఎర్రబెల్లి వినీత్ రావు ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు ఎగ్ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రోజువారీ జీవితంలో పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు. కోడిగుడ్డులో శరీరానికి అవసరమైన నాణ్యమైన ప్రోటీన్‌తో పాటు అనేక విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా లభిస్తాయని తెలిపారు. ముఖ్యంగా పిల్లల శారీరక ఎదుగుదలకు, కండరాల పుష్టికి, నిత్యం శరీరానికి కావలసిన శక్తిని అందించడంలో కోడిగుడ్డు ఎంతో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అతి తక్కువ ధరలో ఎక్కువ పోషక విలువలు అందించే పరిపూర్ణ ఆహారంగా కోడిగుడ్డును ప్రతి ఒక్కరూ తమ దైనందిన ఆహారంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.సమాజంలో ప్రజల ఆరోగ్యం, పౌష్టికాహారం పట్ల ప్రత్యేక అవగాహన కల్పిస్తూ లబ్ధిదారులకు ఎంతో ఉపయోగపడే విధంగా ఈ ఎగ్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు , మాజీ పిఏసిఎస్ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్ , మాజీ మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్ , జూలపల్లి గంగాధర్ రావు , జూలపల్లి సురేందర్రావు ,మాజీ పిఏస్ చైర్మన్ మనోజ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాజేశ్వరరావు మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు , మాజీ మండల ఉపాధ్యక్షుడురంగు కుమార్ టిఆర్ఎస్ మండల నాయకులు రంగు కుమార్ ఫర్టిలైజర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకన్న గౌడ్ చింతపట్ల సునీల్ రావు బోట్ల మధు జూలపల్లిగంగాధర్ రావు సందెల నవీన్ సురేందర్ రావు వార్డు సభ్యులు తుంగరాజు ఇస్లావత్ కొప్పురాజు బోట్ల వెంకన్న పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్‌క్రాస్ ప్రతినిధులు.

వరంగల్ జిల్లాలో రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలపై చర్చ.

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 3.



తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను వరంగల్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాడెం శాంతికుమార్, నూతనంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షుడు శానబోయిన రాజకుమార్, జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యుడు మోతే తిరుపతిరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, తలసేమియా బాధితులకు అందిస్తున్న సహాయం, సంస్థ బలోపేతానికి చేపడుతున్న చర్యలను కేటీఆర్‌కు వివరించారు. ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా, మానవతా విలువలకు ప్రాధాన్యతనిస్తూ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర కమిటీ సభ్యుడు నాడెం శాంతికుమార్ తెలిపారు. సమాజంలోని అవసరమైన వారికి సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని వారు తెలిపారు.

పర్వతగిరి నూతన ఎస్సై పెగడ రాజ్ కుమార్ కు ఘన సన్మానం

-- మర్యాదపూర్వకంగా కలిసిన ఆదిజాంబవ సంక్షేమ సంఘం నాయకులు
-- శాంతిభద్రతల పరిరక్షణలో ముందుండాలని ఆకాంక్ష



పర్వతగిరి , నవంబర్ 3 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండల నూతన పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పెగడ రాజ్ కుమార్ ను ఆదిజాంబవ సంక్షేమ సంఘం పర్వతగిరి మండల శాఖ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ఆయనకు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి నూతన పదవీ బాధ్యతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల రక్షణకు ఎస్సై రాజ్ కుమార్ నిరంతరం కృషి చేస్తారని, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆదిజాంబవ సంక్షేమ సంఘం ప్రతినిధులు చిన్నపాక శ్రీనివాస్, మాసాని యాకూబ్, వంగాల రవీందర్, జంగిలి బాబు, జన్ను దిలీప్, కందికట్ల స్కైలాబ్ బాబు, మాసాని సమ్మయ్య, మాసాని శ్రీనివాస్, తక్కలపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ బ్యారేజ్ చెక్కుచెదరలేదు

కాంగ్రెస్ అబద్ధాల ప్రచారం బట్టబయలైంది
పృథాగా పోతున్న గోదావరి నీరు
రైతుల పంటలను కాపాడటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం
సాగునీరు విడుదల చేయకపోతే కేటీఆర్ నాయకత్వంలో రైతు పోరుబాట తప్పదు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 03(వుదయం జిల్లా ప్రతినిధి)మేడిగడ్డ బ్యారేజ్ కొట్టుకుపోయిందని, కూలిపోయిందని కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తోన్న ప్రచారం పూర్తిగా పచ్చి అబద్ధమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సాగునీరు అందక ఎండిపోతున్న పంటలను, రైతుల గోసను స్వయంగా చూసిన ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మొదట కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని ప్రాణహిత గోదావరి సంగమ ప్రాంతాన్ని, సిరోంచ, కాళేశ్వరం మధ్య గోదావరి బ్రిడ్జ్ వద్ద ఉన్న నీటి ప్రవాహాన్ని, కన్నెపల్లి పంప్‌హౌస్ ప్రాంతాన్ని పరిశీలించి తధనంతరం నేరుగా మేడిగడ్డ బ్యారేజీని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల బాజిరెడ్డి గోవర్ధన్ ,గణేష్ గుప్త, జీవన్ రెడ్డి, గంప గోవర్ధన్, హన్మంత్ షిండే, జజాల సురేందర్, పుట్ట మధూకర్,తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ ముజీబుద్దీన్, విఠల్ రావు తో కలిసి ఆయన మేడిగడ్డ బరాజ్‌నుసందర్శించి నీటి ప్రవాహాన్ని పరిశీలన చేశారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మెడిగడ్డ బ్యారేజ్ వద్ద గోదావరి నీటి ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం బ్యారేజ్ పైకి వాహనాలు వెళ్లకుండా పోలీసు లు అడ్డుకోవడంతో కాసేపు వారితో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ప్రతినిధులు వాగ్వివాదానికి దిగారు.ఈ సందర్భంగా శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి తోపాటు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తోపాటు పలువురు నాయకులు మీడియాతో మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజ్ మొత్తం 85 పిల్లర్లతో నిటారుగా చెక్కుచెదరకుండా నిలబడి ఉన్న వాస్తవాన్ని స్వయంగా మీడియా కెమెరాల సాక్షిగా ప్రజలందరూ గమనించవచ్చని పేర్కొన్నారు. గత మూడు వర్షాకాలాల్లో సంభవించిన భారీ వరదలు, లక్షలాది క్యూసెక్కుల ప్రవాహాన్ని తట్టుకొని నిలబడిన ఈ బ్యారేజీలో ఒక్క పిల్లర్ కూడా కొట్టుకుపోలేదని స్పష్టం చేశారు. కేవలం రెండు మూడు పిల్లర్లకు చిన్నపాటి మరమ్మతులు అవసరమైతే, వాటిని మూడేళ్లుగా బాగుచేయడం చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందంటూ దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుత కరువు పరిస్థితుల్లోనూ మేడిగడ్డ వద్ద దాదాపు 22,000 క్యూసెక్కుల ప్రవాహం (రోజుకు సుమారు 2 టీఎంసీల మేర నీరు) వృథాగా దిగువకు తరలిపోతోందని ప్రశాంత్ రెడ్డి తెలిపారు. కన్నెపల్లి పంపులను ఆన్ చేసి ఆ నీటిని ఎత్తిపోస్తే ఎస్సారెస్పీ నిజాంసాగర్ సహా మిడ్ మానేరు, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ వంటి రిజర్వాయర్లన్నింటినీ నింపవచ్చని వివరించారు.

రోజుకు ఒక టీఎంసీ చొప్పున 90 రోజులు నీటిని ఎత్తిపోస్తే ఎస్సారెస్పీ ప్రాజెక్టును పూర్తిగా నింపవచ్చని, రోజుకు అర టీఎంసీ చొప్పున నెలన్నర రోజులు పంపింగ్ చేస్తే 18 టీఎంసీల సామర్థ్యం గల నిజాంసాగర్‌ను పూర్తిగా నింపే అవకాశముందని గుర్తుచేశారు. నీరు లేక గుత్ప, అలీసాగర్, చౌట్‌పల్లి హన్మంత్రెడ్డి, నవాబు, వేంపల్లి, సారంగాపూర్, మెంట్రాజ్‌పల్లి లిఫ్టుల కింద, నిజాంసాగర్ ఆయకట్టు కింద లక్షలాది ఎకరాల పంటలు ఎండుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్టు వ్యవహరిస్తోందని మండిపడ్డారు.గోదావరి జలాలను ఎత్తిపోసి చెరువులు, రిజర్వాయర్లు నింపితే కేసీఆర్ కు ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న ద్వేషపూరితమైన దుర్బుద్ధితోనే కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని ఎత్తిపోయకుండా సముద్రం పాలు చేస్తోందని ఆరోపించారు ఇక్కడ నీటిని దిగువకు వదిలేస్తుంటే, చంద్రబాబు నాయుడు ఆ నీటిని వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పం వరకు తరలించుకుపోతున్నారని, కానీ తెలంగాణలో పక్కనే ఉన్న ప్రాజెక్టులకు మాత్రం ఈ ప్రభుత్వం నీరివ్వడం లేదని దుయ్యబట్టారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రస్తుతం కేవలం 4,000 క్యూసెక్కుల ప్రవాహం మాత్రమే ఉంటే, మేడిగడ్డ వద్ద 22,000 క్యూసెక్కుల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, అక్కడ ప్రాజెక్టు కడతామని చెప్పడం ప్రజలను మోసగించే సరికొత్త డ్రామా అని కొట్టిపారేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన రాక్షస వైఖరిని, దుర్బుద్ధిని విడనాడి, ఇప్పటికైనా తక్షణమే మోటార్లు ఆన్ చేసి వృథాగా పోతున్న నీటిని ప్రాజెక్టులకు ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరించి సాగునీరు అందించకపోతే తెలంగాణ రైతుల ఉసురు తగులుతుందని హెచ్చరించారు. తక్షణమే నిర్ణయం తీసుకోకపోతే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతాంగాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున 'రైతు పోరుబాట' ఉద్యమాన్ని చేపడతామని శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు.అదేక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ చంద్రబాబుకు నీళ్లు ఇవ్వడం కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేడిగడ్డ బరాజ్‌ను నిర్వీర్యం చేయాలనే కుట్ర చేస్తున్నాడని అన్నారు. ప్రస్తుతం మేడిగడ్డ బరాజ్ వద్ద రెండు టీఎంసీల నీళ్లు దిగువకు వృథాగా పోతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం బ్యారేజీల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఆనాడు బ్యారేజీలో నీళ్లు నిల్వ ఉన్న సమయంలో భూగర్భ జలాలు పెరిగి భూమిపైకే నీళ్లు వచ్చేవని, కానీ ఈనాడు గేట్లు ఎత్తివేయడంతో నీరంతా దిగువకు వెళ్లిపోయి నీటిమట్టం మళ్లీ 700 అడుగుల స్థాయికి పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు నీటితో కళకళలాడిన ప్రాంతం ప్రస్తుతం నీటి నిల్వలు తగ్గిపోయి దయనీయ పరిస్థితికి చేరుకుందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడుకు ప్రయోజనం చేకూర్చేందుకే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రయోజనాలను విస్మరిస్తోందని ఆరోపించారు. ఇది తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేయడమేనని విమర్శించారు. బ్యారేజీ పరిస్థితిని తెలంగాణ ప్రజలకు వివరించేందుకు ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు సందర్శించారని గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి బ్యారేజీల పరిరక్షణకు, నీటి నిల్వల సంరక్షణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు సైతం వాస్తవ పరిస్థితులను గుర్తించి తెలంగాణ ప్రజల పక్షాన నిలవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు సాగునీరు అందించకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతామని గణేష్ బిగాల హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ రావు, శ్రీపతి బాపు, కేదారి గీత, పెండ్యాల మనోహర్,నాగుల లక్ష్మారెడ్డి,నట్ల మురళి కృష్ణ, తడకల రమేష్, కూరతోట శ్రీహరి, కూరతోట రాకేష్, వంశీరావు, చేకూర్తి శ్రీనివాస్, సంద్ర రాజు, వెన్నంపల్లి మహేష్, అలీమ్, పోత వెంకటస్వామి, చేకూర్తి దేవరాజ్, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వార్డుల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం.



వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 3.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి యువత తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నర్సంపేట ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని 29వ వార్డు సాయిబాబా టెంపుల్ ప్రాంతం, 5వ వార్డు సర్వాపురం వడ్డెర కాలనీ, 8వ వార్డు ద్వారకపేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, వడ్డెర కాలనీ అధ్యక్షుడు సంపంగి సాలయ్య, కౌన్సిలర్ అభ్యర్థులు కందికొండ సంధ్య శ్రీను, పెండెం వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో కొనసాగాయి. ఈ సందర్భంగా పట్టణ ఎమ్మెల్సీ ఇన్‌చార్జులు గోనె యువరాజు, రాయిడి దుష్యంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేసిందని విమర్శించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత తమ నిరసనను ఓటు ద్వారా తెలియజేయాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీగా ఉందని, గత రెండు రోజులుగా సర్వర్లు సరిగా పనిచేయకపోవడంతో అనేక మంది పట్టభద్రులు ఓటరు నమోదుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని ఓటరు నమోదు గడువును పొడిగించాలని ఎన్నికల కమిషన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు బొల్లెపల్లి కమల్, నాగెల్లి అరవింద్, నాగెల్లి శివరాం, సంపంగి వంశీ తదితరులు పాల్గొన్నారు.

31వ డివిజన్‌లో విస్తృతంగా పట్టభద్రుల ఓటరు నమోదు

-- కాంగ్రెస్ శ్రేణులను అభినందించిన జగన్మోహన్ రెడ్డి
ప్రతి అర్హులైన పట్టభద్రునికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం: కాంగ్రెస్ నాయకులు జగన్మోహన్ రెడ్డి



హనుమకొండ అర్బన్, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి) :
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్‌లో రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని మంగళవారం విస్తృతంగా నిర్వహించారు.
?ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జగన్మోహన్ రెడ్డి హాజరై, తాజా మాజీ కార్పొరేటర్ మామిళ్ల రాజుతో కలిసి డివిజన్‌లోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియ తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు.?స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ తిరుగుతూ అర్హులైన పట్టభద్రులను గుర్తించి నూతన ఓటర్లుగా నమోదు చేయిస్తున్నారని తెలిపారు. ?డివిజన్ వ్యాప్తంగా సమిష్టిగా కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులను జగన్మోహన్ రెడ్డి అభినందించారు. పట్టభద్రుల ప్రతి ఓటు ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయానికి బాటలు వేస్తుందని, అదే లక్ష్యంతో నాయకులంతా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ ఇన్‌చార్జ్ మార్కా విజయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు సత్తు రమేష్, మాజీ డివిజన్ అధ్యక్షులు వంకేశ్వర్ సురేందర్, ముప్ప వేణు, డిసిసి మెంబర్ మామిళ్ల సురేష్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్వాడీల్లో చిన్నారుల హాజరు పెంచాలి!

నాణ్యమైన పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహించొద్దు
వి.ఓ. భవన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.. నాణ్యతలో రాజీ పడొద్దు
క్షేత్రస్థాయి పరిశీలించిన జిల్లా కలెక్టర్



రాయపర్తి, నవంబర్ 3(వుదయం ప్రతినిధి):
గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు వారికి ప్రతిరోజూ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. రాయపర్తి మండలంలోని వెంకటేశ్వర్లపల్లె గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని, మురిపిరాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న విలేజ్ ఆర్గనైజేషన్ (వి.ఓ.) భవన్ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లపల్లె అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, పిల్లల హాజరు, మౌలిక వసతులు, పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతిరోజూ అందించాలని, వారి ఆరోగ్యం, ఎదుగుదలపై అంగన్వాడీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పిల్లల తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుంటూ చిన్నారులందరూ క్రమం తప్పకుండా కేంద్రాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, హాజరు శాతాన్ని గణనీయంగా పెంచాలని ఆదేశించారు.గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక శ్రద్ధతో పోషకాహారం, ఆరోగ్య సేవలు అందించాలని, వారు ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి కొంత సమయం గడిపేలా అవగాహన కల్పించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ సేవలు, పోషకాహార పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు.

వి.ఓ. భవన్ పనుల్లో నాణ్యతే ప్రాధాన్యంఅనంతరం మురిపిరాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న విలేజ్ ఆర్గనైజేషన్ (వి.ఓ.) భవన్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల ప్రస్తుత పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. భవన నిర్మాణం పూర్తయిన వెంటనే మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకువచ్చి వారి సమావేశాలు, సంఘ కార్యకలాపాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు పూర్తిస్థాయిలో ప్రయోజనం చేకూరేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సుమ, తహసీల్దార్ శ్రీనివాస్, డీఆర్డీవో నాగ పద్మజ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి తదితర అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ క్రీడల్లో సిరిసిల్ల జోన్ విజయం





హసన్ పర్తి నవంబర్3 (వుదయం ప్రతినిధి):
హన్మకొండ జిల్లా హసన్ పర్తి, ఎర్రగట్టు సమీపంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐదవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడోత్సవాలు మంగళ వారం ప్రారంభమయ్యాయి.మొదటి మ్యాచ్ లో రాజన్న సిరిసిల్ల జోన్ 3 వర్సెస్ బాసర జోన్ తో పోటీ నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా జోన్ జట్టు విజయం సాధించింది. హసన్ పర్తి గ్రామానికి చెందిన గౌరారం పోలీసు స్టేషన్ లో ఎస్ఐగా పని చేస్తున్న జన్ను ఆరోగ్యం రాజన్న సిరిసిల్ల జోన్ టీం కు కెప్టెన్ గా వ్యవహరించడం విశేషం.

చిట్యాల చిరిజ్యుద్ధిక్ష 2.14 కోట్ల పీఁుల శ్కంకుఖ్షాపీఁులు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



చిట్యాల నవంబర్ 03(వుదయం ప్రతినిధి)
భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలంలో సుమారు రూ.2.14 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా చైన్పాక, అందుకు తండా, గిద్దెముత్తారం, కాల్వపల్లి గ్రామాల్లో మహిళా సంఘ భవనాల నిర్మాణానికి, బావుసింగ్ పల్లి, పాశిగడ్డ తండా గ్రామాల్లో మహిళా సమైక్య భవనాలు, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రామచంద్రాపురం గ్రామంలో అంగన్వాడీ భవనం, మహిళా సమైక్య భవనం, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళా సంఘాలకు సొంత భవనాలు, చిన్నారులకు మెరుగైన అంగన్వాడీ వసతులు, గ్రామ పాలనకు అవసరమైన గ్రామ పంచాయతీ భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావడంలో నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ అధికారులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు.

ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి శాశ్వత పరిష్కారాలు చేపట్టాలి. కలెక్టర్ డాక్టర్ సత్య శారద.



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 3.
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నాయుడుపేట్రోల్ వంపు నుంచి మామునూరు ప్రాంతం వరకు జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను నేషనల్ హైవే, ఆర్ అండ్ బీ, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులతో పాటు జిల్లాలోని ప్రధాన రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి, వాటి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలకు గల కారణాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి శాశ్వత పరిష్కారాలు చూపాలని స్పష్టం చేశారు. ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన రహదారి మరమ్మతులు చేపట్టడంతో పాటు హెచ్చరిక బోర్డులు, రేడియం సూచికలు, స్పీడ్ బ్రేకర్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాహనదారులకు ప్రమాద సూచనలు ముందుగానే స్పష్టంగా కనిపించేలా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య, ఆర్ అండ్ బీ ఈఈ రాజేందర్, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, మున్సిపల్ సిటీ ప్లానర్ రవీందర్ రెడేకర్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొలుగురి వీరయ్య భౌతికకాయానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి శ్రద్ధాంజలి!

కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి.. అండగా ఉంటామన్న ఎర్రబెల్లి దయాకర్ రావు



పర్వతగిరి, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి):పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కొలుగురి వీరయ్య గారి మరణంతో స్థానికంగా తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. వీరయ్య గారి మృతి చెందారనే వార్త తెలిసిన వెంటనే రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్వతగిరిలోని వారి స్వగృహానికి హుటాహుటిన చేరుకున్నారు. వీరయ్య పార్థివ దేహంపై పూలమాలలు ఉంచి అశ్రు నయనాల మధ్య ఘన నివాళులర్పించారు.

అనంతరం పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి, వారిని ఓదారుస్తూ ప్రత్యేక ధైర్యాన్ని అందించారు. “వీరయ్య మృతి కుటుంబానికి తీరని లోటు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు అధైర్యపడకూడదు.. మీకు ఏ అవసరం వచ్చినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం” అని హామీ ఇస్తూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ఎర్రబెల్లి ఆగమనంతో పరామర్శ ప్రదేశంలో తీవ్ర భావోద్వేగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రితో పాటు పర్వతగిరి మండల సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ముఖ్యులు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు , మాజీ పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్ , మాజీ మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్ , జూలపల్లి గంగాధర్ రావు , జూలపల్లి సురేందర్రావు ,మాజీ పిఎస్ చైర్మన్ మనోజ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాజేశ్వరరావు మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు , మాజీ మండల ఉపాధ్యక్షుడురంగు కుమార్ టిఆర్ఎస్ మండల నాయకులు రంగు కుమార్ ఫర్టిలైజర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకన్న గౌడ్ చింతపట్ల సునీల్ రావు బోట్ల మధు జూలపల్లిగంగాధర్ రావు సందెల నవీన్ సురేందర్ రావు వార్డు సభ్యులు తుంగరాజు ఇస్లావత్ కొప్పురాజు బోట్ల వెంకన్న పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి మూల్యం చెల్లించుకోక తప్పదు

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సమీక్షలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
పాలన చేతకాక సీఎం చేతులెత్తేశారు
పర్వతగిరి బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో ఘాటు వ్యాఖ్యలు

పర్వతగిరి , నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): పాలించలేక, రాష్ట్ర ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేక చేతులెత్తేసినప్పుడు ఇంకా ఆ ముఖ్యమంత్రి కుర్చీలో ఎందుకు కూర్చున్నావు రేవంత్ రెడ్డి?అని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఘాటుగా ప్రశ్నించారు. పర్వతగిరి మండల కేంద్రంలోని తన స్వగృహంలో రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆయన సోమవారం ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులకు దిశా నిర్దేశం చేసిన అనంతరం మాజీ మంత్రి ఎర్రబెల్లి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.అధికారులను అడిగితే నిధులు లేవంటున్నారు!“దేవాదుల ప్రాజెక్టులో పంపులు ఎందుకు ఆన్ చేయడం లేదని అధికారులను నిలదీస్తే, కనీసం మోటార్లు రిపేర్ చేయడానికి కూడా నిధులు లేవని వారు మొరపెట్టుకుంటున్నారు. రాష్ట్రంలో నెలకొన్న కరెంట్ కోతల పాపం పూర్తిగా రేవంత్ రెడ్డిదే. వచ్చే ఎనిమిది నెలలు కష్టమేనంటూ ముందే చేతులెత్తేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. ఆనాడు భయంకరమైన కరోనా సమయంలో కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు నీరు, విద్యుత్ సహా ఏ లోటూ రాకుండా ఆదుకున్నారుఅని గుర్తుచేశారు. భూముల ధరలు పడిపోయాయి..



గతంలో తెలంగాణలో భూముల రేట్లు విపరీతంగా ఉన్నాయని చంద్రబాబు నాయుడే స్వయంగా ప్రశంసించారని ఎర్రబెల్లి అన్నారు. కానీ నేడు రేవంత్ రెడ్డి మూర్ఖపు పాలన వల్ల తెలంగాణలో భూముల ధరలు దారుణంగా పడిపోతుంటే, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పాలకులు కళ్లు తెరవాలని హితవు పలికారు.

పట్టభద్రుల ఓట్ల నమోదుపై పిలుపు:
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతీ అర్హులైన పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేలా బీఆర్ఎస్ శ్రేణులు గ్రామీణ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రతీ నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేసి ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు , మాజీ పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్ , మాజీ మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్ , జూలపల్లి గంగాధర్ రావు , జూలపల్లి సురేందర్రావు ,మాజీ పిఎస్ చైర్మన్ మనోజ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాజేశ్వరరావు మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు , మాజీ మండల ఉపాధ్యక్షుడురంగు కుమార్ టిఆర్ఎస్ మండల నాయకులు రంగు కుమార్ ఫర్టిలైజర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకన్న గౌడ్ చింతపట్ల సునీల్ రావు బోట్ల మధు జూలపల్లిగంగాధర్ రావు సందెల నవీన్ సురేందర్ రావు వార్డు సభ్యులు తుంగరాజు ఇస్లావత్ కొప్పురాజు బోట్ల వెంకన్న పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, పర్వతగిరి మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల భద్రతే ప్రథమ ప్రాధాన్యం

– జిన్నారం సీఐ నాగార్జున గౌడ్



జిన్నారం నవంబర్ 3
(వుదయం ప్రతినిధి)
పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిన్నారం సీఐ నాగార్జున గౌడ్ సూచించారు. మంగళవారం గడ్డపోతారం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పారిశ్రామికవేత్తలతో ఆయన ఆధ్వర్యంలో భద్రతా జాగ్రత్తలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు ముందస్తు భద్రతా చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అగ్నిప్రమాదాలు, గ్యాస్ లీకేజీలు, రసాయనాల నిర్వహణ వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిశ్రమల్లో భద్రతా పరికరాలు, ఫైర్ సేఫ్టీ వ్యవస్థలు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని పేర్కొన్నారు. కార్మికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా పరిశ్రమల యాజమాన్యాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, భద్రతా నిబంధనల అమలులో నిర్లక్ష్యం వహించరాదని సీఐ స్పష్టం చేశారు. పారిశ్రామిక ప్రాంతంలో ప్రమాదాల నివారణకు పరిశ్రమల యాజమాన్యాలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హనుమంతు పారిశ్రామిక ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులతో ప్రైవేట్ పాఠశాలల ఆటలాట!

ఉదయం 6 నుంచి రాత్రి 7:30 వరకు క్లాసులా? విద్యార్థులపై ఇంతటి ఒత్తిడా?
నిబంధనలు బేఖాతరు.. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత గాలికి.. ప్రైవేట్ స్కూళ్ల తీరుపై ఏబీవీపీ ఆగ్రహం
ఎంఈఓకు వినతిపత్రం.. నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలలపై చర్యలకు డిమాండ్



తాండూర్, నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ప్రైవేట్ పాఠశాలలు వారిని చదువుల పేరుతో తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం ఆరు గంటలకే తరగతులు ప్రారంభించి, రాత్రి 7:30 గంటల వరకు ప్రత్యేక శిక్షణ పేరుతో విద్యార్థులను పాఠశాలల్లోనే నిర్బంధిస్తున్నారనే ఆరోపణలు తాండూర్ పట్టణంలో చర్చనీయాంశంగా మారాయి. విద్యార్థుల చదువులపై శ్రద్ధ చూపాల్సిన యాజమాన్యాలు వారి ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, భద్రతను విస్మరిస్తున్నాయంటూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తాండూర్ శాఖ తీవ్రంగా స్పందించింది.
ఈ అక్రమ విద్యా విధానానికి అడ్డుకట్ట వేయాలని కోరుతూ ఏబీవీపీ నాయకులు స్థానిక మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాశాఖ నిర్దేశించిన సమయపాలన నిబంధనలను పక్కనపెట్టి ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఉదయం నుంచి రాత్రి వరకు తరగతి గదుల్లోనే గడపాల్సి రావడంతో పదో తరగతి విద్యార్థులు మానసికంగా, శారీరకంగా అలసిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
చదువు పేరుతో విద్యార్థుల భద్రతతో చెలగాటం!

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి తాండూర్‌కు వచ్చి చదువుకుంటున్న విద్యార్థుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని ఏబీవీపీ నాయకులు పేర్కొన్నారు. రాత్రి 7:30 గంటలకు పాఠశాలలు వదిలిన తర్వాత ఇళ్లకు చేరుకునే సరికి రాత్రి 9 గంటలు దాటుతోందని తెలిపారు. ఆ సమయంలో సరిపడా ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాత్రి వేళల్లో వారి ప్రయాణ భద్రత ప్రశ్నార్థకంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.
పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలనే లక్ష్యంతో విద్యార్థులపై ఇంతటి భారాన్ని మోపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యార్థులపై ఒత్తిడి పెంచడం ద్వారా నాణ్యమైన విద్య అందించినట్లు కాదని, వారి ఆరోగ్యాన్ని దెబ్బతీసే విధానాలను వెంటనే నిలిపివేయాలని స్పష్టం చేశారు.విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కీలక చేరికలు



హైదరాబాద్ ,
జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వ స్ఫూర్తితో, తెలంగాణలో ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక రాజకీయాలు, యువతకు ప్రాధాన్యం, ప్రజాసేవే లక్ష్యంగా జనసేన పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై అనేక మంది కీలక నాయకులు జనసేన పార్టీలో చేరుతున్నారు.జనసేన నాయకులు శ్రీ పడాల జయసింహ ఆధ్వర్యంలో.. మల్కాజిగిరి నియోజకవర్గంకు చెందిన శ్రీకాంత్ యాదవ్, శ్రీధర్ యాదవ్, సుధీర్ గౌడ్, రవీంద్రన్, బహదూర్ పుర నియోజకవర్గంకు చెందిన వినయ్ కుమార్, ఎల్బీనగర్ నియోజకవర్గంకు చెందిన శ్వేతా, మేడ్చల్ నియోజక వర్గంకు చెందిన వర్ష, దుర్గా భవాని, కూకట్ పల్లి నియోజక వర్గంకు చెందిన వెంకటేష్, సికింద్రాబాద్ నియోజక వర్గంకు చెందిన రాఘవేంద్ర రెడ్డి, ప్రసాద్, కిరణ్, విజయ్, రవీంద్ర రెడ్డి, త్రిగుల శివ కుమార్ చిలుకూరి రాంబాబు జనసేనలో చేరారు. మంగళవారం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తాళ్లూరి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ నేమూరి శంకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ శ్రీ గడల శ్రీనివాసరావు చేతులమీదుగా పార్టి కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, ఎం. దామోదర్ రెడ్డి, మచ్చ సుధాకర్, ప్రజీత్ గౌడ్, మేడ రామకృష్ణ, నరేష్, మాధవరెడ్డి, ఎడమ రాజేష్, నందగిరి సతీష్, గోకుల రవీందర్ రెడ్డి, నిహారిక నాయుడు, లిఖిత, తనూజ రెడ్డి, జై సింహ పడాల, సుదర్శన్ రెడ్డి, మేడ మురళి కృష్ణ, అనిల్ కుమార్, వేముల మహేష్, జెంజి పోగుల ప్రవీణ్, అజయ్, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్.. ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్యం!

సెలవు ప్రకటించినా పాఠశాలల నిర్వహణపై ఆగ్రహం
విద్యార్థుల ప్రాణాల కంటే స్కూల్ నిర్వహణే ముఖ్యమా?
నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



కోదాడ నవంబర్ 3 (వుదయం)తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో విద్యార్థుల భద్రత దృష్ట్యా జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించినప్పటికీ కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెలవు ఉన్నప్పటికీ విద్యార్థులను పాఠశాలలకు రప్పిస్తున్నారంటూ తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
ఓవైపు వర్షాలు, ఈదురుగాలుల హెచ్చరికలు జారీ అవుతున్నా చిన్నారుల భద్రతను పట్టించుకోకుండా పాఠశాలలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలు కేవలం ప్రభుత్వ పాఠశాలలకే వర్తిస్తాయా? ప్రైవేట్ పాఠశాలలకు వర్తించవా? అంటూ నిలదీస్తున్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలను ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే విచారణ చేపట్టాలని కోరుతున్నారు. సెలవు ఆదేశాలను ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా జిల్లా కలెక్టర్, డీఈఓ వెంటనే స్పందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



కార్మిక రంగానికి వెన్నుదన్నుగా బిఆర్టియు..

జెకె ఫెన్నార్ పరిశ్రమకు చెందిన హెచ్ఎంఎస్, ఐఎన్టీయూసీ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు బిఆర్టియులో చేరిక..

పటాన్చెరు (వుదయం):
కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బిఆర్టియుకు రోజురోజుకూ కార్మికుల నుంచి ఆదరణ పెరుగుతోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. జెకె ఫెన్నార్ పరిశ్రమకు చెందిన హెచ్ఎంఎస్, ఐఎన్టియుసి కార్మిక సంఘాలకు చెందిన కార్మికులు.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్టియు లో చేరారు. కార్మికులందరికీ కార్మిక సంఘం కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జిఎంఆర్..
పరిశ్రమ గుర్తింపు సంఘం ఎన్నికల్లో బిఆర్టియును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు..
పటాన్చెరు (వుదయం):
కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమమే లక్ష్యంగా వనిచేస్తున్న బిఆర్టియుకు రోజురోజుకూ కార్మికుల నుంచి ఆదరణ పెరుగుతోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. జెకె ఫెన్నార్ పరిశ్రమకు చెందిన హెచ్ఎంఎస్, ఐఎన్టియుసి కార్మిక సంఘాలకు చెందిన కార్మికులు.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్టియు లో చేరారు. కార్మికులందరికీ కార్మిక సంఘం కండువా కప్పి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం బిఆర్టియు నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, న్యాయమైన వేతనాలు, మెరుగైన పని పరిస్థితుల సాధనకు బిఆర్టియు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ముందుకు రావాలని సూచించారు.త్వరలో జరగనున్న పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో బిఆర్టియును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికుల మద్దతుతో బిఆర్టియు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, బిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, కార్మికులు శ్రీనివాస్, ఆదినారాయణ, మహేందర్ రెడ్డి, సూర్యచంద్ర రావు, మల్లేష్, వెంకటేష్, అర్జున్ రావు, సంగమేశ్, శివ కుమార్ రెడ్డి, రమణ, రాజేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నకంజర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

పటాన్చెరు (వుదయం):
ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని చిన్నకంజర్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్షాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రభుత్వం తరఫున కొనుగోలు కేంద్రాలలో అందిస్తున్న వసతులను రైతులను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు ఏర్పాటు చేయడంతో పాటు.. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించాలని జిల్లా పౌరసరఫరా శాఖ అధికారికి ఫోన్ లో సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం. కొనుగోలు చేసిన ధాన్యానికి నిర్ణీత గడువులోగా డబ్బులు చెల్లించాలని కోరారు. రైతులకు బకాయి పడిన బోనస్ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రను వీడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రమీల, డిసిసిబి డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, అంతిరెడ్డి, శ్రీనివాస్, రామచందర్, వెంకటేష్, పిఎసిఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



కృషి, పట్టుదలతో డ్రై ఫ్రూట్స్ వ్యాపారంలో రాణిస్తున్న రమేష్

నాణ్యతకు ప్రాధాన్యం.. వినియోగదారుల నమ్మకమే పెట్టుబడిగా ముందుకు సాగుతున్న మెగా డ్రై ఫ్రూట్స్



కోదాడ: నవంబర్ 3(వుదయం) నేటి పోటీ ప్రపంచంలో వ్యాపార రంగంలో నిలదొక్కుకోవాలంటే కేవలం పెట్టుబడి ఉంటే సరిపోదు.. కృషి, పట్టుదలతో పాటు వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించుకోవడం ఎంతో అవసరం. ఇదే సూత్రాన్ని నమ్ముకుని డ్రై ఫ్రూట్స్ వ్యాపార రంగంలో తనదైన గుర్తింపు తెచ్చుకుంటూ ముందుకు సాగుతున్నారు మెగా డ్రై ఫ్రూట్స్ నిర్వాహకులు రమేష్. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన డ్రై ఫ్రూట్స్‌ను అందుబాటులో ఉంచుతూ వ్యాపారంలో ప్రత్యేకతను చాటుకుంటున్నారు. బాదం, జీడిపప్పు, కిస్‌మిస్, పిస్తా, అంజీర్, ఖర్జూరం తదితర డ్రై ఫ్రూట్స్‌తో పాటు ఆరోగ్యానికి ఉపయోగపడే పలు రకాల ఉత్పత్తులను అందిస్తూ వినియోగదారులను ఆకట్టుకుంటున్నారు.వ్యాపారంలో నాణ్యత, సరసమైన ధరలు, వినియోగదారులతో స్నేహపూర్వక వ్యవహారం ఎంతో ముఖ్యమని రమేష్ భావిస్తున్నారు. ఒక్కసారి వచ్చిన వినియోగదారుడు మళ్లీ మళ్లీ దుకాణానికి వచ్చేలా నమ్మకమైన సేవలు అందించడమే తన లక్ష్యంగా పెట్టుకున్నారు.
ప్రస్తుత కాలంలో ఆరోగ్యంపై ప్రజల్లో పెరుగుతున్న అవగాహనతో డ్రై ఫ్రూట్స్‌కు ఆదరణ పెరుగుతోంది. ఈ అవకాశాన్ని గుర్తించి వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించేందుకు రమేష్ నిరంతరం కృషి చేస్తున్నారు.
వ్యాపారం అంటే కేవలం లాభాలు సంపాదించడం మాత్రమే కాదు.. వినియోగదారుల ఆదరణ, విశ్వాసాన్ని పొందడమే నిజమైన విజయమని తన ప్రయాణం ద్వారా చాటుతున్నారు. యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ వ్యాపార రంగంలో రాణించాలని రమేష్ ప్రయాణం స్ఫూర్తినిస్తోంది.కృషికి పట్టుదల తోడైతే విజయం సొంతమవుతుందనే నమ్మకంతో మెగా డ్రై ఫ్రూట్స్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళుతున్నారు రమేష్.